క్లుప్తంగా

ఈఓపీఆర్డీగా నాగమణి



హిరమండలం: మండల పంచాయతీ విస్తరణ అధికారి (ఈఓపీఆర్డీ)గా పి.నాగమణిని నియమించినట్లు ఎంపీడీఓ బి.శైలజ మంగళవారం తెలిపారు. ఈఓపీఆర్డీగా పనిచేసిన వెంటేశ్వరావు ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. తంప పంచాయతీ కార్యదర్శి పనిచేస్తున్న నాగమణిని ఎఫ్ఏసీ ఈఓపీఆర్డీగా నియమించినట్లు తెలిపారు.

రైల్వే గేటు పనులు ప్రారంభం



గేటు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

పాతపట్నం: పాతపట్నం జాతీయ రహదారిపై ఉన్న రైల్వే గేటు పక్కనే మరో రైల్వే గేటు ఏర్పాటు కోసం పనులు చేపడుతున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం తెలిపారు. ప్రయాణికుల రాకపోకలకు ఏటువంటి ఇబ్బంది లేకుండా రైల్వే సిబ్బంది చర్యలు తీసుకున్నారు. మూడు రోజులపాటు ట్రాక్ పనులు చేపట్టామని రైల్వే సిబ్బంది తెలిపారు.

చురుగ్గా జగనన్న ఇళ్ల నిర్మాణాలు



బొత్తాడసింగిలో జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణ పనులు

ఎల్.ఎన్.పేట: మండలంలోని పలు గ్రామాల్లో జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఇప్పటివరకు నిర్మాణం పూర్తిచేసిన స్థాయిల్లో బిల్లులు చెల్లించటం జరిగిందని హౌసింగ్ ఏఈ కె.రమేష్ మంగళవారం తెలిపారు. బిల్లులు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో వేయటం జరిగిందన్నారు. మరికొందరి లబ్ధిదారుల బిల్లులను ప్రతిపాదించామని వారి బ్యాంకు ఖాతాలకు చెల్లించటం జరుగుతుందన్నారు. మండలంలోని దబ్బపాడు, బొత్తాడసింగి, మిరియాపల్లి, పెద్దకొల్లివలస, సుమంతాపురం, తురకపేట, కరకవలస తదితర గ్రామాల్లో లబ్ధిదారుల కాలనీ ఇళ్ల నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు.

డాక్టర్ హేమమోహన్‌రావుకు డాక్టరేట్



పట్టా అందుకుంటున్న డాక్టర్ హేమమోహన్‌రావు

ఆమదాలవలస: పట్టణంలోని ఐకాన్ హస్పిటల్ డాక్టర్ సీపాన హేమమోహన్‌రావు నార్త్ అమెరికాకు చెందిన అజెక్షా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ అందుకున్నారు. ఆధునిక యుగంలో ప్రస్తుత మానవ జీవన విధానం వల్ల కలిగిన మానసిక ఒత్తిడిపై నేచురోపతి, యోగాలో చేసిన పరిశోధనకు పట్టా లభించినట్లు హేమమోహన్‌రావు మంగళవారం తెలిపారు. పట్టాను ఈ నెల 25న కొలంబో (శ్రీలంక)లో అందుకున్నట్లు పేర్కొన్నారు. హేమమోహన్‌రావుకు పలువురు వైద్యులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



సూపర్ మార్కెట్‌లో ప్రచారం చేస్తున్న అధికారులు

నరసన్నపేట: బడిఈడు పిల్లలు విధిగా పాఠశాలల్లోనే ఉండాలని నరసన్నపేట సహాయ కార్మిక అధికారి వి.జయశంకర్ అన్నారు. బాల, కౌమార కార్మికుల రక్షణ, పునరావాస ప్రచార కార్యక్రమంలో భాగంగా మండల న్యాయ సేవా సంఘం ఆదేశాల మేరకు ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు షాపులు, సూపర్ మార్కెట్లలో ప్రచారం నిర్వహించారు. ఎస్ఐ కేశవరావు, ఐసీపీఎస్ ప్రతినిధి గీత, మౌనిక, మహిళా పోలీసు అలివేలు పాల్గొన్నారు.

ప్రజోపయోగ పనులకు పెద్దపీట

హిరమండలం: ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టనున్న పనులు ప్రజలకు ఉపయోగంగా ఉండాలని ప్రజాప్రతినిధులు సూచించారు. హిరమండలం మేజర్ పంచాయతీకి సంబంధించి ఉపాధి పనులు గుర్తించేందుకు ఏపీఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ దేవుదళ సుందరమ్మ అధ్యక్షతన మంగళవారం గ్రామసభ నిర్వహించారు. రూ.4 కోట్లతో పనులు చేపట్టాలని తీర్మానించారు. మీసాల వెంకటరామకృష్ణ, ఉప సర్పంచ్ వెలమల బాలరాజు, ఇన్‌చార్జి ఈఓ నరసింహరావు, ఉపాధి వేతనదారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



కేశవదాసుపురంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: గ్రామాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కేశవదాసుపురం, భగవాన్‌దాసుపేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరిస్తూ, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ నాలుగన్నరేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. బడుగు, బలహీన వర్గాల్లోని అర్హులందరికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను చేరువ చేశారన్నారు.అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. పథకాల కోసం ఎవరికీ ఎటువంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నామన్నారు. గ్రామాల్లో ప్రతి కుటుంబాన్ని కలిసే అవకాశం ప్రభుత్వం కల్పించడ ఎంతో ఆనందంగా ఉందన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కేశవదాసుపురంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు, ఏఎంసీ చైర్మన్ సునీల్‌కుమార్, నాయకులు మజ్జి శైలజ, మొకర శంకరరావు, వండాన సూరపునాయుడు తదితరులు పాల్గొన్నారు.

రుచి, శుచి తప్పనిసరి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈఓలు

నరసన్నపేట: సర్కారు పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న జగనన్న గోరు ముద్ద నాణ్యతగా ఉండాలని ఎంఈఓలు యు.శాంతారావు, దాలినాయుడు అన్నారు. స్థానిక దేశవానిపేట యూపీ స్కూల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను మంగళవారం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం రోజూ ఆహార పదార్థాలు ఉండాలని ఆదేశించారు. మండలంలో కొన్ని పాఠశాలల్లో వంటలు ఇంటి వద్ద చేసి స్కూల్‌కు తీసుకువస్తున్నారని, అలా చేయవద్దన్నారు. వంటలు స్కూల్ ఆవరణలోనే చేపట్టాలని సూచించారు. గతంతో పోల్చితే ఆహార పదార్థాల తయారీలో నాణ్యత బాగుందన్నారు. సమ్మేటివ్–1 పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం



హిరమండలం: ప్రమాణం చేస్తున్న యూటీఎఫ్ నూతన కార్యవర్గ సభ్యులు



ఎల్.ఎన్.పేట: ఎన్నికైన యూటీఎఫ్ నూతన కార్యవర్గ సభ్యులు

ఎల్.ఎన్.పేట: యూటీఎఫ్ మండల శాఖ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ఆ శాఖ జిల్లా కార్యదర్శి, ఎన్నికల అధికారి జి.శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. స్థానిక రోటరీనగర్ పాఠశాల ప్రాంగణంలో మంగళవారం ఎన్నికలను నిర్వహించారు. యూటీఎఫ్ మండల శాఖ గౌరవ అధ్యక్షురాలిగా జె.ఉష, అధ్యక్షుడిగా పి.చిన్నారావు, సహాధ్యక్షులుగా బి.సుమతి, ఎం.బాలసుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శిగా సనపల ఢిల్లేశ్వరరావు, కోశాధికారిగా ఎస్.అజీమ్, అడ్వజరీ కమిటీ కన్వీనర్‌గా కె.గణేష్, సీపీఎస్ కమిటీ కన్వీనర్‌గా ఎం.జనార్దనరావు, మహిళా కమిటీ కన్వీనర్‌గా బి.హేమలత, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎస్.ఢిల్లేశ్వరావు, పి.రాజు, సి.హెచ్.వి.రమణ, ఎస్.ఫణిరాజు, కార్యదర్శులుగా పి.కామేశ్వరావు, కె.వాసుదేవరావు, సి.హెచ్.నిర్మల, ఆర్.కృష్ణారావు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు.

హిరమండలంలో..

హిరమండలం: యూటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఫెడరేషన్ సీనియర్ నాయకులు దండు ప్రకాశరావు తెలిపారు. మండలంలోని కోరాడ కాలనీ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బి.నాగరాజు, అధ్యక్షుడిగా ఎ.నారాయణరావు, సహాయ అధ్యక్షులుగా పి.సంపత్‌కుమార్, జె.పార్వతి, ప్రధాన కార్యదర్శిగా బి.రాధాకృష్ణ, కోశాధికారిగా జి.రామకృష్ణతో పాటు పలువురు సభ్యులను ఎన్నికున్నారు. జిల్లా కౌన్సిలర్లుగా కె.కోటేశ్వరరావు, ఎల్.వి.రమణ, ఎస్.శంకర్‌రావు, పి.రాజారావు, పి.చిన్నారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

మెళియాపుట్టి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని ఎంపీడీఓ చంద్రకుమారి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని ఏఎన్ఎంలు, సచివాలయం సిబ్బందితో సమీక్షించారు. ఇదివరకే జరిగి న జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పలువురిని ఆరో గ్య సమస్యలపై వివిధ ఆస్పత్రులకు రిఫర్ చేయడం జరిగిందని, వారు ఆయా ఆస్పత్రులకు వెళ్లేలా చర్య లు తీసుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులు ఉన్న వారందరితో పీఎంజేఏవై కార్డులను చేయించాలన్నారు. పీఆర్ అడిషనల్ కమిషనర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ సీతంపేట ఐటీడీఏ పరిధిలోని గ్రామ వలంటీర్లు, సచివాలయాల సిబ్బందికి డిసెంబర్ 12వ తేదీ నుంచి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించు న్నట్లు తెలిపారు. శిక్షణకు ప్రతి ఒక్కరూ హాజరవ్వా లన్నారు.

రేషన్ బియ్యం అందించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న రేషన్ లబ్ధిదారులు

హిరమండలం: మండల కేంద్రంలోని పాత హిరమండలం గుడి వీధిలో 60 మంది రేషన్ కార్డుదారులు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. డిసెంబర్ సమీపిస్తున్నా నవంబర్ నెలకు సంబంధించిన రేషన్ బియ్యం ఇంతవరకూ అందలేదన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు పాగిరి బుచ్చిబాబు, ఉప సర్పంచ్ వెలమల బాలరాజు వీరికి సంఘీభావం తెలిపారు. దీనిపై తహసీల్దార్ మురళీమోహన్ మాట్లాడుతూ ప్రతీ నెల 15వ తేదీలోగా రేషన్ బియ్యం అందించాలని, ఇప్పటివరకు అందించకపోవడంపై ఎండీయూ–1 వాహనదారుడు నిర్లక్ష్యంపై ఉన్నతధికారులకు నివేదిక అందిస్తామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో రెండు నెలలకు సంబంధించిన బియ్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. గ్రామ సచివాలయాల పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, ప్రస్తుత ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల మధ్య తేడాను వివరించారు. అర్హులందరికీ న్యాయం జరగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్నే గెలిపించాలన్నారు. సచివాలయాల వద్ద అభివృద్ధి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. గ్రామ కూడళ్లల్లో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కొత్తూరు: మెట్టూరు బిట్–2లో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



బూర్జ: గుత్తావల్లిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సారవకోట: చిన్నగుజ్జువాడలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



హిరమండలం: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: చింతలపేటలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



పోలాకి: బెలమరపాలవలసలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పొందూరు: బురిడికంచరాంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు తమ్మినేని చిరంజీవినాగ్



సరుబుజ్జిలి: షళంత్రిలో అభివృద్ధి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పేదలకు భూ పట్టాల పంపిణీ



ఆమదాలవలస: లబ్ధిదారులకు డీ పట్టాలను అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



మెళియాపుట్టి: పట్టాలు పంపిణీ చేస్తున్న జేసీ నవీన్, ఎమ్మెల్యే రెడ్డి శాంతి, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్

ఆమదాలవలస: నియోజకవర్గంలోని బూర్జ మండలంలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న డీ పట్టా భూములకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసింది. ఆమదాలవలస పట్టణంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయం వద్ద బూర్జ మండలం అయ్యవారిపేట గ్రామానికి చెందిన లబ్ధిదారులకు స్పీకర్ తమ్మినేని సీతారాం మంగళవారం డీ పట్టాలను అందజేశారు. బూర్జ తహసీల్దార్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

మెళియాపుట్టిలో..

మెళియాపుట్టి: భూమిలేని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం భూ పట్టాల పంపిణీ చేపట్టిందని జేసీ నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో తహసీల్దార్ సరోజిని అధ్యక్షతన మంగళవారం భూ పట్టాల పంపిణీ చేపట్టారు. మండల వ్యాప్తంగా 241 మంది లబ్ధిదారులకు 141 ఎకరాల స్థలం అందజేశామని జేసీ అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా కుల, మత, పార్టీలు అనే తేడాలు లేకుండా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు పట్టాలు అందించారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు ఉదయ్‌కుమార్, యు.బాలరాజు, జయమునిరావు, మాజీ ఎంపీపీ మాడుగుల రామారావు, సవర సుభాష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: రైతు సాధికారతే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. కొత్తూరు ఆర్‌బీకేలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. 21 రోజుల్లో నగదు చెల్లిస్తుందన్నారు. మండలంలోని 17 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 11 వేల మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు ఏడీ రాజగోపాలరావు తెలిపారు. తేమ ఎక్కువ పేరుతో మిల్లర్లు రైతులు నుంచి అదనంగా ధాన్యం తీసుకుంటున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ ఏడీకి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, సర్పంచ్ పడాల కృష్ణవేణి, లోతుగెడ్డ తిరుపతిరావు, బూర్లె శ్రీనివాసరావు, కుంచాల రత్నాలు, పాగిరి గోపాలరావు, వనుము లక్ష్మీనారాయణ, రాడ రాజు, వైకుంఠరావు, సాధుబాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

పూలే ఆశయాలను నెరవేర్చుదాం



పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ, నాయకులు

నరసన్నపేట: స్వాతంత్ర్యానికి ముందు దేశంలో అంటరానితనం, కుల వ్యవస్థల నిర్మూలనకు జ్యోతీరావు పూలే ఎంతగానో కృషి చేశారని ఎంపీపీ ఆరంగి మురళీధర్ అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. పూలే ఆశయాలు నేటికీ ఆదర్శమని, వాటిని నెరవేర్చేందుకు అందరూ కృషి చేయాలన్నారు. పూలే ఆశయాలకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, పార్టీ నాయకులు కేసీహెచ్‌బీ గుప్త, రాజాపు అప్పన్న, సురంగి నర్సింగరావు, బొబ్బాది ఈశ్వరరావు, వాన గోవిందరావు, దల్లు రమణ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న న్యాయమూర్తి హరిప్రియ

జలుమూరు: హరికృష్ణమ్మపేట ప్రశాంతమైన గ్రామమని, ఇదే సంప్రదాయాన్ని భవిష్యత్తు తరాలకు అందించే బాధ్యత అందరిపై ఉందని కోటబొమ్మాళి జూనియర్ సివిల్ జడ్జి సి.హరిప్రియ అన్నారు. హరికృష్ణమ్మపేట గ్రామంలో మంగళవారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ప్రసంగించారు. చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. ఎన్నో ఏళ్లుగా గొడవలు లేకుండా ఉండడం మంచి పరిణామం అన్నారు. చిన్నపాటి వివాదాలు వచ్చినా గ్రామ పెద్దల సమక్షంలోనే సమస్యలను పరిష్కరించుకోవడం అభినందనీయమన్నారు. భూముల కొనుగోలు విషయాల్లో న్యాయసలహాలు తీసుకుంటే ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఆడపిల్లలు పెంపకంతోపాటు వారి చదువుల పట్ల తల్లిదండ్రుల శ్రద్ధ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.నరసింహామూర్తి, తహసీల్దార్ బి.సత్యం, ఎంపీడీఓ అప్పారావు, సీఐ బి.ప్రసాదరావు, సర్పంచ్ దుంగ స్వామిబాబు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బుక్కా లక్ష్మణరావు, న్యాయవాదులు లఖినేని శ్రీనివాసరావు, పూజారి వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు కృత్రిమ గర్భాధారణ వ్యాక్సిన్లు



భారత్ పశుధాన్ యాప్‌పై అవగాహన కలిస్తున్న పశువైద్యురాలు మౌనిక

పాతపట్నం: లింగనిర్ధారిత వీర్యంతో పశువులకు కృత్రిమ గర్భాధారణ కార్యక్రమాన్ని రానున్న రోజుల్లో చేపట్టాలని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు (ఏడీ) మంచు కరుణాకరరావు అన్నారు. స్థానిక పశుసంవర్ధకశాఖ ఏడీ కార్యాలయంలో పశువైద్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగనిర్ధారిత వీర్యంతో 99 శాతం దూడలే పుడుతాయన్నారు. మొదటిసారి వేసిన డోస్ వల్ల పశువులు చూడు కట్టకపోతే రెండో డోసు ఉచితంగా వేస్తామన్నారు. భారత్ పశుధాన్ యాప్‌లో ఇండికేటర్లు ప్రతీరోజు వివరాలు అప్‌లోడ్ చేయాలన్నారు. మొబైల్ వాహనం అన్ని గ్రామాలు తిరిగేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. సంచార పశు ఆరోగ్య సేవాల ద్వారా వైద్యం అందించాలన్నారు. మొబైల్ వాహనంలో నిర్వహిస్తున్న పేడ, రక్త, పాల, మూత్ర పరీక్షల ఫలితాలను వెంటనే తెలియజేయాలన్నారు. పశు వైద్యులు బి.శ్రీవాణి, పి.అనిల్‌కుమార్, కె.మౌనిక, హరీష్, పాతపట్నం, మెళియాపుట్టి వైద్య సిబ్బంది, రైతు భరోసా కేంద్రాల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

వంట పాత్రల పంపిణీ

సరుబుజ్జిలి: విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సక్రమంగా అందించాలని రావివలస సర్పంచ్ వండాన కృష్ణ అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలకు మండల విద్యాశాఖ ద్వారా సరఫరా చేసిన వంట పాత్రలు మంగళవారం వంట ఏజె న్సీ మహిళలకు అందించారు. పాఠశాల హెచ్ఎం వరలక్ష్మి, ఉపాధ్యాయుడు మధు, పీఎంసీ చైర్మన్ పాల్గొన్నారు.